

ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలి

● కలెక్టర్ శ్రీధర్, ఎస్పీ అశోక్‌కుమార్



అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్, ఎస్పీ

పెండ్లిమర్రి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పర్యటన ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎస్పీ అశోక్‌కుమార్‌లు అధికారులకు తెలిపారు. మండల కేంద్రానికి సమీపంలో నూతనంగా నిర్మించిన డిగ్రీ కళాశాల భవనాలను ఆదివారం కలెక్టర్, ఎస్పీలు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం మంత్రి నారా లోకేశ్ పర్యటన ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా శిలాఫలకాల ఆవిష్కరణ ఏర్పాట్లు, తదితర వాటిపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మోప్మా పీడీ కిరణ్‌కుమార్, ఆర్‌జేడీ నాగలింగారెడ్డి, తహసీల్దార్ అనురాధ, టీడీపీ మండల అధ్యక్షుడు గంగిరెడ్డి ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్మార్ట్‌కిచెన్ ఏర్పాట్లు పూర్తి చేయండి : సీకేదిన్నె, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన చింతకొమ్మదిన్నెలో నూతనంగా నిర్మించిన స్మార్ట్ కిచెన్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మండల కేంద్రమైన సీకేదిన్నెలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో అధునాతన వసతులతో నిర్మించిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్‌ను ఆదివారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్ జిల్లా పర్యటనలో భాగంగా నూతన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్‌ను ప్రారంభించేందుకు రానున్నారని, అందుకు తగిన ఏర్పాట్లను యంత్రాంగం పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ఇర్విన్, తహసీల్దారు నాగేశ్వరరావు, కడప కమిషనర్ మనోజ్‌రెడ్డి, రెవెన్యూ ఇతర శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అటవీ సంపదపై అవగాహన అవసరం

● డీఎఫ్‌ఓ వినీత్‌కుమార్



లంకమలలో పర్యాటకులతో అటవీశాఖ సిబ్బంది

కడప ఎన్టీఆర్‌సర్కిల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ప్రతిఒక్కరికీ అటవీ సంపదపై అవగాహన అవసరమని జిల్లా అటవీశాఖాధికారి వినీత్‌కుమార్ అన్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో కడప ఫారెస్టు నేటివ్ రెస్టోరేషన్ ప్రాజెక్టులో భాగంగా లంకమల అటవీ ప్రదేశంలో ప్రత్యేక ట్రెక్కింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో మాట్లాడుతూ కడప, బద్వేలు, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు వంటి వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. దాదాపు 200 మందికి పైగా పాల్గొనగా, వారందరికీ అవసరమైన సౌకర్యాలు బ్రేక్‌ఫాస్ట్, తాగునీరు, రవాణా సదుపాయం అటవీశాఖ ఆధ్వర్యంలో సమకూర్చినట్లు తెలిపారు. మహిళలు, చిన్నపిల్లలు, యువత పాల్గొని ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించారని, అటవీ సంపదలోని సహజ సిద్ధమైన అందాలు ప్రత్యక్షంగా చూసినట్లు తెలిపారు.

నేటి నుంచి జగన్ పర్యటన

పులివెందుల, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సెప్టెంబరు 1 సోమవారం నుంచి మూడురోజుల పాటు పులివెందులలో పర్యటించనున్నట్లు వైసీపీ వర్గాలు పేర్కొన్నాయి. సోమవారం మధ్యాహ్నం పులివెందులకు చేరుకొని భాకరాపురంలోని క్యాంప్ కార్యాలయానికి చేరుకొంటారు. 2న మంగళవారం ఉదయం ఆయన తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించనున్నారు. అనంతరం లింగాల మండలం అంబకపల్లె గ్రామం లోని గంగమ్మకుంట వద్ద జలహారతి కార్యక్రమంలో పాల్గొని, తదనంతరం పులివెందుల ప్రజలకు అందుబాటులో ఉంటారు. 3న బుధవారం పులివెందుల నుంచి తిరుగు ప్రయాణమవుతారని వైసీపీ వర్గాలు తెలిపాయి.

ఉంటామయ్యా.. ఉండ్రాళ్లయ్యా...

● వేడుకగా గణేశ్ నిమజ్జనాలు
● అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు ● పలుచోట్ల అన్నదానం




రాజారెడ్డివీధిలో గణేశుడి ఊరేగింపు

కడప కల్చరల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా వాడవాడలా ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్యలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఐదోరోజు ఆదివారం ఘనంగా నిమజ్జనం చేశారు. పెద్దఎత్తున శివపార్వతీ తనయుడికి ఉంటామయ్యా.. ఉండ్రాళ్లయ్యా... అంటూ బై..బై చెప్పారు. ఇందులో భాగంగా పలుచోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు, లడ్డూ వేలంపాటలు, అన్నదానాలు జోరందుకున్నాయి. డప్పువాయిద్యాలు, మేళతాళాలతో రంగులు చల్లుకుంటూ మహిళలు, పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా బొజ్జ గణపయ్య నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. దారి వెంబడి జై బోలో గణేశ్ మహరాజ్‌కీ... జై అంటూ యువకుల కేరింతలతో పురవీధుల్లో సందడి వాతావరణం కనిపించింది. నిమజ్జనం సందర్భంగా యువకుల కేరింతలు, టపాసుల శబ్దాలతో మార్మోగింది. ప్రధానంగా నగరంలోని ఎర్రముక్కపల్లె సర్కిల్, కో-ఆపరేటివ్ కాలనీ, సంధ్య సర్కిల్, ఐటీఐసర్కిల్, రైల్వేస్టేషన్, కొత్త కలెక్టరేట్, ఆర్టీసీ బస్టాండ్, వై.జంక్షన్, రాజీవ్‌పార్క్, 7రోడ్స్ సర్కిల్, అమరజీవి సర్కిల్, కృష్ణదేవరాయల సర్కిల్, మాచుపల్లె సర్కిల్, మాసాపేట సర్కిల్, శంకరాపురం, ఎన్‌జీఓ కాలనీ, ఆలంఖాన్‌పల్లె తదితర ప్రాంతాల నుంచి భారీ ఊరేగింపుతో తరలివచ్చిన గణనాథులను సిద్దవటం, పాతకడప చెరువు, ఫాతిమా కళాశాల, ఇర్కాన్‌సర్కిల్, కే.సీ.కెనాల్ తదితర ప్రాంతాల్లో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు.



రాజీవ్‌పార్కు వద్ద ఊరేగింపుగా వస్తున్న బొజ్జ గణపయ్య



కడపలో గణేశ్ నిమజ్జనం వద్ద పోలీసు బందోబస్తు

భారీగా పలికిన లడ్డూ వేలం

గణేశుడి ఉత్సవాల సందర్భంగా ఆదివారం పలుచోట్ల లడ్డూ వేలంపాట భారీగా పలికింది. ఇందులో భాగంగా ప్రొద్దుటూరు సాయిరాజేశ్వరి కాలనీలో జరిగిన లడ్డూ వేలంపాటలో వల్లపురెడ్డి వరదకుమార్‌రెడ్డి పాల్గొని రూ.4,20,999లతో స్వామివారి లడ్డూను, రూ.3.36 లక్షలు విలువైన వెండి కలశాన్ని దక్కించుకున్నారు. ఖాజీపేట మండలం త్రిపురవరంలో గుర్రంపాటి రామయ్యగారి కుటుంబ సభ్యులు రూ.3.10 లక్షలకు, పోరుమామిళ్లలోని రంగసముద్రం పంచాయతీ రెడ్డినగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఉన్న లడ్డు ప్రసాదాన్ని బండి రామ్మోహన్‌రెడ్డి రూ.2లక్షలకుసొంతం చేసుకున్నారు.



వినాయకుడి విగ్రహాన్ని నీటిలోకి లాగుతున్న దృశ్యం



ప్రొద్దుటూరులో నిమజ్జనానికి తరలివస్తున్న గణనాథులు



ఎర్రముక్కపల్లె సర్కిల్ గుడి దగ్గర ఉట్టికొడుతున్న చిన్నారులు



నాగరాజుపేటలో కర్రసాము చేస్తున్న చిన్నారి



పోరుమామిళ్లలో గణేశుడి ఊరేగింపు




దేవుడికడప చెరువులోకి నిమజ్జనానికి తరలివస్తున్న గణనాథులు



రాజుపాలెంలోని కుందూలో గణేశ్ నిమజ్జనం

రాజంపేటకు నేడు సీఎం చంద్రబాబు రాక

● ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ
● దోబీఘాట్‌లో రజకులతో మాటామంతి
● కార్యకర్తలతో గంటపాటు సమావేశం
● ఒంటిమిట్ట గెలుపుతో విజయోత్సాహంలో తెలుగుతమ్ముళ్లు



రాయచోటి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోమవారం ఉదయం రాజంపేటలో పర్యటించనున్నారు. రాజంపేట మండలం బోయనపల్లె గ్రామంలో లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పలువురికి ఎన్టీఆర్ పెన్షన్లను అందచేయనున్నారు. అనంతరం ఇదే గ్రామంలో దోబీఘాట్‌ను సందర్శిస్తారు. అక్కడ ఉన్న రజకులతో మాట్లాడి వారి సమస్యలు వింటారు. అనంతరం వారికి అవసరమైన పలు ప్రయోజనాలు ప్రకటిస్తారు. ఈ మేరకు కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆధ్వర్యంలో అధికారులు ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు. ప్రజావేదిక సభాభవనంలో సమావేశం ముగించుకున్న తర్వాత మధ్యాహ్నం 3.25 నుంచి గంటపాటు ముఖ్యమంత్రి రాజంపేట నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం కానున్నారు. ఇప్పటికే ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించింది. గతంలో చాలా సంవత్సరాలుగా ఇక్కడ వైసీపీనే గెలుస్తూ వస్తోంది. అయితే ఈసారి తెలుగుదేశం పార్టీ వైసీపీ కోటను బద్దలుకొట్టింది. జిల్లాకు చెందిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ జగన్‌మోహన్‌రాజులు వ్యూహాత్మకంగా వ్యవహరించడం.. ఒకటిన్నర సంవత్సర కూటమి పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు.. వల్ల ప్రజలు టీడీపీకి విజయం కట్టబెట్టారు. దీంతో రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలో నూతనోత్సాహం కదం తొక్కుతోంది. ఇదే సమయంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్‌గా జగన్‌మోహన్‌రాజుకు పార్టీ ఇటీవలే బాధ్యతలు అప్పగించింది. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్లలో జోష్ కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి కార్యకర్తలతో సమావేశమై ఒంటిమిట్ట గెలుపుపై ప్రత్యేకంగా అభినందించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

బాలికపై అత్యాచారం

● పోక్సో కేసు నమోదు

మైలవరం, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఓ గ్రామంలో 12 ఏళ్ల బాలికపై అత్యాచారం చేయడంతో యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు తలమంచిపట్నం ఎస్ఐ లక్ష్మీనారాయణ ఆదివారం తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు.. వేంపల్లెకు చెందిన మహమ్మద్ అలీ(35) అనే సివిల్ ఇంజనీరు మండలంలోని ఓ గ్రామంలో గాలిమరల పనుల నిమిత్తం విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో మండలానికి చెందిన ఓ బాలికకు మాయమాటలు చెప్పి అతని గదిలో అత్యాచారానికి ఒడిగట్టినట్లు తెలిపారు. ఈ బాలిక శనివారం సాయంత్రం నుంచి కనిపించకపోవడంతో బాలిక తల్లిదండ్రులు గాలించినా ఫలితం లేక పోయింది. దీంతో తలమంచి పట్నం పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే వారు విచారించి బాలికను జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రికి వైద్యచికిత్సల కోసం తరలించారు. బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పసుపుమయమైన బోయనపల్లె, తాళ్లపాక

● వందలాది ఫ్లెక్సీలతో టీడీపీ ఇన్‌చార్జ్ జగన్‌మోహన్‌రాజు హవా ● అడుగడుగునా భారీ స్వాగత తోరణాలు





సీఎం సభా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జగన్‌మోహన్‌రాజు, ఫ్లెక్సీలతో పసుపుమయంగా మారిన రాజంపేట

రాజంపేట, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాజంపేటకు వస్తున్న సందర్భంగా టీడీపీ రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు నేతృత్వంలో వందలాది ఫ్లెక్సీలు, పసుపు బ్యానర్లు, జెండాలు కట్టి ఆ ప్రాంతాన్ని పసుపుమయం చేశారు. అన్నమయ్య సర్కిల్ నుంచి రాజంపేట, ములక్కాయలపల్లె, బోయనపల్లె, మదనగోపాలపురం, రాజీవ్‌స్వగృహం వరకు భారీగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి జగన్‌మోహన్‌రాజు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా సీఎం స్వాగతం పలుకుతూ జగన్‌మోహన్‌రాజు భారీ బెలూన్లను ఏర్పాటు చేయడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీఎం సభ ఏర్పాట్లను అధికారులతో కలిసి జగన్‌మోహన్‌రాజు పరిశీలించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జన సమీకరణపై సమావేశం నిర్వహించారు. సందర్భంగా జగన్‌మోహన్‌రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేడు రాజంపేటకు రావడం శుభసూచికమన్నారు. నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆరు మండలాల నుంచి హాజరై సీఎం కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. నేడు రాజంపేటలో పండుగ రోజు అని, సీఎం రాజంపేట అభివృద్ధికి ఎన్నో వరాలు ఇస్తారని ధీమా వ్యక్తం చేశారు.

'పార్టీని మరింత బలోపేతం చేద్దాం'

పులివెందుల రూరల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతాపార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేద్దామని రాష్ట్ర బీజేపీ అధికారి ప్రతినిధి వంగల శశిభూషణ్‌రెడ్డి పిలుపు నిచ్చారు. రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎన్నికైన సందర్భంగా శశిభూషణ్‌రెడ్డిని ఆదివారం పులివెందుల మండల బీజేపీ అధ్యక్షుడు నవీన్ ఆధ్వర్యంలో శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు శ్రీరాములు, తిరుపాల్‌రెడ్డి, ఉపేంద్రరెడ్డి, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

షర్మిల పర్యటనను విజయవంతం చేయండి

కడప కలెక్టరేట్,ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీరాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సోమవారం కడపకు రానున్నారని, ఆమె పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్.డి.విజయజ్యోతి ఆదివారం ఒక ప్రకటనలో కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు.1 వతేదీన మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5గంటల వరకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిల నేతలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటారన్నారు.

బై..బై...గణేశా



సీకేదిన్నె...నిమజ్జనానికి తరలి వెళుతున్న గణపయ్య

వేముల, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): వేముల మండల వ్యాప్తంగా ఐదో రోజు వినాయక ప్రతిమలకు నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహి ంచారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఊరేగింపులలో నృత్యాలు చేసుకుంటూ నిమజ్జనానికి తరలివెళ్లారు. వెంకటేశ్వరపురంలో వినాయక ప్రతిమ వద్ద ఉంచిన స్వామివారి లడ్డూ వేలం పాట నిర్వహించారు. దిద్దెకుంట రామిరెడ్డి రూ.1.10లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు.

పులివెందుల రూరల్..: వినాయక ప్రతిమలకు ఐదో రోజు కేరింతల నడుమ నిమజ్జన ఉత్సవాలు ఘనంగా జరిగాయి. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాలలో డప్పు వాయిద్యాలు, డీజే సౌండ్లు, బాణసంచాల మధ్య నిమజ్జన కార్యక్రమానికి తరలి వెళ్లారు. అలాగే పట్టణంలోని మైత్రిలేఅవుట్‌లో కొలువుదీర్చిన వినాయకుని వద్ద 108 జంటలతో హోమాలు గావించారు. పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు.

లింగాల..: మండల వ్యాప్తంగా 80చోట్ల వినాయకుని ప్రతిమలు ఏర్పాటుచేయగా శుక్రవారం నాటికి 50 పూర్త య్యాయి. ఆదివారం మిగిలిన వినాయక ప్రతిమలను గ్రామోత్సవం నిర్వహించి నిమజ్జనం ప్రజలు పూర్తిచేశారు.

చెన్నూరు..: గణేశుని ఊరేగింపు చెన్నూరులో వైభవంగా జరిగింది. విగ్రహాలు ఆదివారం సాయంత్రం చెన్నూరులో వీధివీధినా ఊరేగించారు. అనంతరం పెన్నానదిలో నిమజ్జనం చేశారు.

రూ.లక్ష పలికిన గణేశ్ లడ్డూ..: మండలంలోని ఉప్పరపల్లెలో వినాయక లడ్డూను స్థానిక యువనేత లక్ష్మీపతియాదవ్ లక్ష రూపాయలకు దక్కించుకున్నారు.

రూ.1.02 లక్షలకు లడ్డు దక్కించుకున్న బాలిక..: కొండపేట గ్రామంలో వినాయకుడి లడ్డూను గడేకుల వెంకటసుబ్బయ్యతులసి కుమార్తె నివేదిత (అమ్ములు) రూ.1.02లక్షలకు వేలంపాట పాడి దక్కించుకోవడం జరిగింది.

కమలాపురం రూరల్..: వినాయకచవితి ఐదో రోజు పూజా కార్యక్రమాల నంతరం నిమజ్జనం నిర్వహించారు. మండల పరిధిలోని విగ్రహాలను మేళతాళాల మధ్య బాణాసంచా కాలుస్తూ ఊరేగింపు నిర్వహిం చారు. చదిపిరాళ్ల గ్రామంలో బొంపెంసుజన్‌కుమార్, కేశవ సంయుక్తంగా వినాయక లడ్డూ రూ.15వేలకు దక్కించుకున్నారు. మధ్యాహ్నం గురజాల వెంకటరెడ్డి కుటుంబసభ్యుల ఆర్థికసాయంతో అన్నదానం నిర్వహిం చారు. సీఐ రోషన్, ఎస్ఐ విద్యా సాగర్, ఖాజీపేట పోలీసుల పర్యవేక్షణలో కుందూ నది, ఏటూరు వద్ద నిమజ్జనం ఏర్పాటు చేశారు.

వల్లూరు..: వినాయకచవితి సందర్భంగా గణనాథుడు నిమజ్జనానికి మేళతాళాల మధ్య వివిధ నృత్యాల మధ్య తరలివెళ్లారు. నిమజ్జనానికి ముందు మధ్యాహ్నం గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిం చారు. మరికొన్నిచోట్ల క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందిం చారు. కొన్ని చోట్ల లడ్డూ వేలం పాట పాడారు. అనంతరం సాయంత్రం నిమజ్జనానికి తరలివెళ్లారు. ఆదినిమ్మాయపల్లె డ్యాం వద్ద ఎస్ఐ పెద్ద ఓబన్న ఆధ్వర్యం లో భారీ బందోబస్తు నిర్వహించారు.

పెండ్లిమర్రి..: మండల పరిధిలోని చెర్లోపల్లె, కొత్తసంగటిపల్లె, కొండూరు, నందిమండలం తదితర గ్రామాలలో శుక్రవారం గణనాథుల ఊరేగింపు కన్నుల పండుగలా జరుపుకున్నారు. ప్రతి గ్రామం లో బ్యాండు,లౌడ్‌స్పీకర్స్‌బాణ సంచా పేలుళ్ల నడుమ వినాయక ప్రతిమలు నిమజ్జనానికి బయ లు దేరాయి. ప్రతి గ్రామంలో లడ్డూల వేలం పాట నిర్వహించారు.

సీకేదిన్నె..: మండలంలో గణేశ్ నిమజ్జనాలు ఘనంగా జరిగాయి. ఆదివారం 5వ రోజు వివిధ గ్రామాల్లోని మండపాల్లో ఏర్పాటు చేసిన గణపయ్యలను బ్యాండు మేళాలతో పురవీధుల్లో ఊరేగించి మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. దీంతో మండలంలో గణేశ్ నిమజ్జనాలు ప్రశాంతంగా జరిగాయి.

(కడప - ఆంధ్రజ్యోతి)..: కడప నగరంలోని ఓంశాంతినగర్‌లో రోడ్ నెం.8లో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనాన్ని ఆదివారం సాయంత్రం కన్నులపండువగా చేశారు. ఓంశాంతినగర్ యూత్ విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, అశోక్, రామక్రిష్ణారెడ్డి, భరత్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సుబ్బయ్య, శ్రీను ఆధ్వర్యంలో ఐదురోజులుగా వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి ఆర్కెస్ట్రా ఏర్పాటు చేశారు. ఆదివారం నిమజ్జనం సందర్భంగా అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. వేలం పాటలో లడ్డును రూ.97వేలకు దక్కించుకున్నారు. అలాగే నగరం లోని ఆలంఖాన్‌పల్లె రాణితోట వీధిలో 49వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్ పుట్లూరు రాజా ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఇక రాములగుడి వద్ద, పాత ఊరులోనూ వినాయక నిమజ్జనం సందర్భంగా లడ్డూ వేలం, చెక్కభజన, తదితర సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



కడప నగరం అక్కాయపల్లెలో పుట్ట వద్ద అన్నదానం చేస్తున్న టీడీపీ నాయకుడు జాకీర్



కడప ఆర్టీసీ బస్టాండ్ వద్ద అన్నదానం



ఆలంఖాన్‌పల్లెలో అన్నదానం చేస్తున్న టీడీపీ నాయకుడు పి.రాజా



రాణితోటలో యూత్ ఆధ్వర్యంలో..





చెన్నూరు.. కొండపేటలో రూ.1.02లక్షలకు లడ్డూ దక్కించుకున్న నివేదిత, ఓంశాంతినగర్‌లో నిమజ్జనానికి వెళుతున్న వినాయకుడు

లోకేశ్ పర్యటనను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి, నరసింహారెడ్డి

కమలాపురం రూరల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : కమలాపురం నియోజక వర్గంలో సెప్టెం బరు 2న పర్యటి ంచనున్న మంత్రి నారా లోకేశ్ పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే క్రిష్ణచైతన్యరెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తానరసింహారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో కమలాపురం, వీరపునాయుపల్లె వల్లూరు మండలాల టీడీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాలోకేశ్ పర్యటన సెప్టెంబరు 2న కమలాపురం నియోజకవర్గంలో ఉందన్నారు. నారాలోకేశ్ 2న సీకేదిన్నె మండలంలో స్మార్ట్‌కిచెన్, అదే విధంగా పెండ్లిమర్రిమండలంలో ప్రభుత్వ డిగ్రీకళాశాల నూతన భవనాలను ప్రారంభిస్తారన్నారు. అనంతరం కొప్పర్తి పారిశ్రామికవాడను సందర్శించి అక్కడ కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల కన్వీనర్లు రాఘవరెడ్డి, నాగేశ్వరరెడ్డి, భాస్కర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, దివాకరెడ్డి, ఖాదర్ బాషా, కంకర సుబ్బారెడ్డి, మస్తానయ్య, దాది రామయ్య, సూర్య సుబ్బారెడ్డి, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ నేత శ్రీరాములు మృతి

కడప ఎర్రముక్కపల్లె, ఆగస్టు 31 (ఆంధ్ర జ్యోతి): టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ కౌన్సిలర్, బలిజ సంఘం నాయకుడు శ్రీరాములు మృతికి పలువురు నివాళులు అర్పించారు. ఆదివారం శ్రీరాములు మృతదేహానికి టీడీపీ సీనియర్ నాయకుడు బి.హరిప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కడప మున్సిపాలిటీగా ఉన్న సమయంలో 1994,1999లలో రెండుసార్లు టీడీపీ తరపున మున్సిపల్ కౌన్సిలర్‌గా కొనసాగారని చెప్పారు.



నివాళులర్పిస్తున్న హరిప్రసాద్

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID crmd@cityunionbank.in. ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు: నం.1) M/s శ్రీ శక్తి కోల్డ్ స్టోరేజ్, సర్వే నెం. 73 1ఎ, మరియు 23-1బి, పొట్టిపాడు రోడ్, గోపవరం పంచాయితీ, ప్రొద్దుటూరు-516360. నం.2) శ్రీ పాతకోట వెంకట సుబ్బారెడ్డి, తండ్రి పాతకోట చిన్న తిమ్మారెడ్డి, డి.నం. 1/222, బొల్లవరం, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా-516360 నం.3) శ్రీమతి పాతకోట సావిత్రమ్మ, భర్త పాతకోట వెంకట సుబ్బారెడ్డి, డి.నం. 1/222, బొల్లవరం, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా-516360 నం.4) శ్రీ పాతకోట శ్రీనివాసులు రెడ్డి, తండ్రి పాతకోట వెంకట సుబ్బారెడ్డి, డి.నం. 1/222, బొల్లవరం, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా-516360. మరియు శ్రీ పాతకోట శ్రీనివాసులు రెడ్డి, తండ్రి పాతకోట వెంకట సుబ్బారెడ్డి, డి.నం. 1/261, అప్‌స్టైయిర్, బొల్లవరం, ప్రొద్దుటూరు-516360 నం.5) శ్రీ పాతకోట కిరణ్ కుమార్ రెడ్డి, తండ్రి పాతకోట వెంకట సుబ్బారెడ్డి, డి.నం. 1/222, బొల్లవరం, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా-516360. నం.6) M/s శ్రీ కామధేను రూరల్ వేర్ హౌస్, సర్వే నం. 324,73/ఎ. పొట్టిపాడు రోడ్, ప్రొద్దుటూరు - 516 360 ద్వారా బ్యాంక్‌కు రావలసిన 01-07-2025 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏవేని ఇతర బకాయితో కలిపి 30-06-2025 నాటికి రూ.4,71,67,727/- (రూపాయలు నాలుగు కోట్ల డెబ్బై ఒక్క లక్షల అరవై ఏడు వేల ఏడు వందల ఇరవై ఏడు మాత్రమే) లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి/ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు- సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

గమనిక: సాలీనా 11.50% ROI వంతున రూ.3,40,00,000/- మొత్తం సదుపాయం కొరకు హామీదారుగా ఉన్న మీలోని నం.3 మరియు సహబాధ్యతాదారుగా ఉన్నట్టి మీలోని నం.2, 3 & 5 కొరకు యజమానిగా ఉన్నట్టి మీలోని నం.5 ద్వారా ప్రాతినిధ్యం వహించు నం.6 అభ్యర్థన మేరకు ఆర్థిక సహాయాన్ని (CUB OSL TERM EQUAL-BR : 501812080044508) తేది 06.10.2018 ద్వారా మా 169 - ప్రొద్దుటూరు శాఖ పొడిగించిందని గమనించగలరు. వసూలు తేదీ వరకు 30.06.2025 నాటికి మిగులు బకాయి రూ.38,85,079/- మరియు తదుపరి వడ్డీ మరియు 01.07.2025 నుండి చార్జ్ చేయబడు నెలవారీ వాయిదాలతో 2.00% అపరాధ వడ్డీ బకాయి గా ఉంది.

మా బ్యాంక్‌కు తనఖా పెట్టిన స్థిరాస్తులు

షెడ్యూలు-ఎ: (శ్రీ పాతకోట వెంకట సుబ్బారెడ్డి, తండ్రి పాతకోట చిన్న తిమ్మారెడ్డికి చెందిన ఆస్తి) కడప జిల్లా, ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ప్రొద్దుటూరు సబ్ జిల్లా, ప్రొద్దుటూరు మండలం, సోములవారి పల్లి పంచాయితీ సర్వే నం. 281/3, రామేశ్వరం గ్రామ ఫీల్డ్స్, కొలతలు, ఆస్తి విస్తీర్ణం, ఎ.0.18 సెంట్లు లేదా 0.72 హెక్టార్లు, లొకేషన్/ల్యాండ్ మార్క్/మొహల్ అనే పేరు గల ఏరియా సరిహద్దులు : తూర్పు : హేమలతాకు చెందిన భూమి, పశ్చిమం : జింకా లక్ష్మీనారాయణకు చెందిన భూమి, ఉత్తరం : కోతపల్లె కెనాల్, దక్షిణం : రాస్తా.

రిజర్వు ధర: రూ. 85,00,000/-
(రూపాయలు ఎనభై ఐదు లక్షలు మాత్రమే)

షెడ్యూలు-బి: (శ్రీ పాతకోట కిరణ్‌కుమార్ రెడ్డి, తండ్రి పాతకోట వెంకట సుబ్బారెడ్డికి చెందిన ఆస్తి) స్థిరాస్తి వద్ద సర్వే నం.లు 23&73/1ఎ, ప్రొద్దుటూరు గ్రామ ఫీల్డ్స్, గోపవరం పంచాయితీ, ప్రొద్దుటూరు మండలం, ప్రొద్దుటూరు సబ్ జిల్లా, ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కడప జిల్లా సర్వే నం.లు 23&73/1ఎ, ప్రొద్దుటూరు గ్రామ ఫీల్డ్స్ ఆస్తి విస్తీర్ణం ఎ.1.45 1/2 సెంట్లు మరియు ఎ.0.64 1/2 సెంట్ల మొత్తం 2.10 సెంట్లు. సరిహద్దులు : తూర్పు : మోపూరి చిన్న జోగిరెడ్డి మరియు పెద్ద జోగిరెడ్డికి చెందిన భూమి పశ్చిమం : పాతకోట వెంకట సుబ్బారెడ్డి భూమి, ఉత్తరం : 30 లింకుల వెడల్పు దారి వదలుకున్న తర్వాత హక్కుదారిని అదే భూమిలో యజమాని మిగిలిన భూమి దక్షిణం : చాడ కోటిరెడ్డి భూమి.

రిజర్వు ధర: రూ. 4,05,00,000/-
(రూపాయలు నాలుగు కోట్ల ఐదు లక్షలు మాత్రమే)

షెడ్యూలు-సి: (శ్రీ పాతకోట వెంకట సుబ్బారెడ్డి, తండ్రి పాతకోట చిన్న తిమ్మారెడ్డికి చెందిన ఆస్తి) కడప జిల్లా ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ప్రొద్దుటూరు సబ్ జిల్లా, ప్రొద్దుటూరు మండలం, సోములవారి పల్లి పంచాయితీ, సర్వే నం. 281/3, రామేశ్వరం గ్రామ ఫీల్డ్స్, కొలతలు, ఆస్తి విస్తీర్ణం, ఎ.0.73 సెంట్లు లేదా 0.292 హెక్టార్లు, లొకేషన్/ల్యాండ్ మార్క్/మొహల్ అనే పేరు గల ఏరియా సరిహద్దులు : తూర్పు : హేమలతాకు చెందిన భూమి, పశ్చిమం : పాతకోట వెంకట సుబ్బారెడ్డికి చెందిన భూమి, ఉత్తరం : పబ్లిక్ రాస్తా, దక్షిణం : గంగమ్మ దేవలం వెళ్ళే రహదారి.

రిజర్వు ధర: రూ. 3,00,00,000/-
(రూపాయలు మూడు కోట్లు మాత్రమే)

షెడ్యూలు-డి: (శ్రీ పాతకోట వెంకట సుబ్బారెడ్డి, తండ్రి పాతకోట చిన్న తిమ్మారెడ్డికి చెందిన ఆస్తి) కడప జిల్లా ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ప్రొద్దుటూరు సబ్ జిల్లా, ప్రొద్దుటూరు మండలం, సోములవారి పల్లి పంచాయితీ, సర్వే నం. 281/3, రామేశ్వరం గ్రామ ఫీల్డ్స్, కొలతలు, ఆస్తి విస్తీర్ణం, ఎ.0.17 సెంట్లు లేదా 0.048 హెక్టార్లు, లొకేషన్/ల్యాండ్ మార్క్/మొహల్ అనే పేరు గల ఏరియా సరిహద్దులు : తూర్పు : హేమలతాకు చెందిన భూమి, పశ్చిమం : పాతకోట వెంకట సుబ్బారెడ్డికి చెందిన భూమి, ఉత్తరం : పబ్లిక్ రాస్తా, దక్షిణం : చాకల (దోబి) రాస్తా.

రిజర్వు ధర: రూ. 90,00,000/-
(రూపాయలు తొంభై లక్షలు మాత్రమే)

షెడ్యూలు-ఎఫ్: (శ్రీ పాతకోట వెంకట సుబ్బారెడ్డి, తండ్రి పాతకోట చిన్న తిమ్మారెడ్డికి చెందిన ఆస్తి) కడప జిల్లా ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ప్రొద్దుటూరు సబ్ జిల్లా, ప్రొద్దుటూరు మండలం, సోమలవారి పల్లి పంచాయితీ, సర్వే నం. 281/3, రామేశ్వరం గ్రామ ఫీల్డ్స్, కొలతలు, ఆస్తి విస్తీర్ణం, ఎ.0.20 సెంట్లు లేదా 0.080 హెక్టార్లు, లొకేషన్/ల్యాండ్ మార్క్/మొహల్ అనే పేరు గల ఏరియా సరిహద్దులు : తూర్పు : పాతకోట వెంకట సుబ్బారెడ్డికి చెందిన భూమి, పశ్చిమం : షేక్ మహమ్మద్ వసీమ్‌కు చెందిన భూమి, ఉత్తరం : పబ్లిక్ రాస్తా, దక్షిణం : చాకల (దోబి) రాస్తా.

రిజర్వు ధర: రూ. 1,00,00,000/-
(రూపాయలు ఒక కోటి మాత్రమే)

షెడ్యూలు-జి: (శ్రీ పాతకోట వెంకట సుబ్బారెడ్డి, తండ్రి పాతకోట చిన్న తిమ్మారెడ్డికి చెందిన ఆస్తి) కడప జిల్లా ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ప్రొద్దుటూరు సబ్ జిల్లా, ప్రొద్దుటూరు మండలం, సోములవారి పల్లి పంచాయితీ, సర్వే నం. 281/3, రామేశ్వరం గ్రామ ఫీల్డ్స్, కొలతలు, ఆస్తి విస్తీర్ణం, ఎ.0.20 సెంట్లు లేదా 0.080 హెక్టార్లు, లొకేషన్/ల్యాండ్ మార్క్/మొహల్ అనే పేరు గల ఏరియా సరిహద్దులు : తూర్పు : కుమ్మెటి రామగొరివి రెడ్డికి చెందిన భూమి, పశ్చిమం : పాతకోట వెంకట సుబ్బారెడ్డికి చెందిన భూమి, ఉత్తరం : పబ్లిక్ రాస్తా, దక్షిణం : చాకల (దోబి) రాస్తా.

రిజర్వు ధర: రూ. 1,00,00,000/-
(రూపాయలు ఒక కోటి మాత్రమే)

షెడ్యూలు-కె: (M/s శ్రీ శక్తి కోల్డ్ స్టోరేజ్, దీనికి ప్రాతినిధ్యం వహించు భాగస్వాములు శ్రీ పాతకోట వెంకటసుబ్బారెడ్డి, శ్రీమతి పాతకోట సావిత్రమ్మ, శ్రీ పాతకోట శ్రీనివాసులు రెడ్డి & పాతకోట కిరణ్‌కుమార్‌కు చెందిన ఆస్తి) గోపవరం గ్రామ పంచాయితీ, ప్రొద్దుటూరు మండలం, ప్రొద్దుటూరు సబ్-రిజిస్ట్రార్, కడప జిల్లా మొత్తం విస్తీర్ణం ఎ.1.34 సెంట్లులో సర్వే నెం. 23/1బి మరియు సర్వే నెం. 73/1ఎ2 ప్రొద్దుటూరు గ్రామ ఫీల్డ్స్, ఎ.1.04 1/2 సెంట్లు మరియు ఎ.0.29 1/2 సెంట్లు. కడప జిల్లా, ప్రొద్దుటూరు సబ్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా, ప్రొద్దుటూరు టౌన్ మరియు మండలం, గోపవరం పంచాయితీలో లొకేషన్ / ల్యాండ్ మార్క్ / మొహల్ అనే పేరు కలిగిన ఏరియా వద్ద సర్వే నెం. 23/1బి మరియు సర్వే నెం. 73/1ఎ2, ప్రొద్దుటూరు గ్రామ ఫీల్డ్స్, ప్లాట్ నం./ఫ్లాట్ నం/డోర్ నం./వార్డ్ నం. ఎ.1.04 1/2 సెంట్లు మరియు ఎ.0.29 1/2 సెంట్లు మొత్తం విస్తీర్ణం ఎ.1.34 సెంట్లు. సరిహద్దులు : తూర్పు : పాతకోట కిరణ్‌కుమార్ రెడ్డికి చెందిన భూమి, పశ్చిమం : పొట్టిపాడు రోడ్, ఉత్తరం : 30 లింకుల వెడల్పు స్వంత రోడ్, దక్షిణం : చాడ కోటిరెడ్డికి చెందిన భూమి.

రిజర్వు ధర: రూ. 6,90,00,000/-
(రూపాయలు ఆరు కోట్ల తొంభై లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
23-09-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ప్రొద్దుటూరు శాఖ, D.Nos.15/365, 15/366, పాండురంగ స్వామి టెంపుల్ సమీపాన, మైదుకూర్ రోడ్, ప్రొద్దుటూరు, వైయస్ఆర్- 516360. టెలిఫోన్ నం. 08564-255655, సెల్ నం. 9347207117

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ప్రొద్దుటూరు శాఖ, D.Nos.15/365, 15/366, పాండురంగ స్వామి టెంపుల్ సమీపాన, మైదుకూర్ రోడ్, ప్రొద్దుటూరు, వైయస్ఆర్-516360 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్డను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా ఆలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్డను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం. 08564-255655, సెల్ నం. 9347207117లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి.11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్డను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 30.08.2025 అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287 టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

ఇంట్లోకి దూసుకెళ్లిన రాళ్ల ట్రాక్టర్

● ఒకరికి గాయాలు ● కొత్తకారు ధ్వంసం



రామయ్య ఇంట్లోకి ట్రాక్టర్ దూసుకువచ్చి కారును ఢీకొట్టిన దృశ్యం

చక్రాయపేట, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన చక్రాయపేటలోని ఓ ఇంట్లోకి రాళ్లలోడుతో ఉన్న ట్రాక్టర్ దూసుకెళ్లిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. ఎర్రగుంట్ల నుంచి రాళ్లలోడుతో ట్రాక్టర్ చక్రాయపేట మండలం నాగులగుట్టపల్లెకు వెళ్తోంది. ఈ సమయంలో చక్రాయపేటలోని స్టేట్‌బ్యాంక్ ఎదురుగా ఒక స్పీడ్ బ్రేకర్ ఉంది. ఇది గమనించని రాళ్లలోడు ట్రాక్టర్ డ్రైవర్ సడన్‌గా బ్రేక్ వేశాడు. దీంతో అదుపు తప్పి ట్రాక్టర్ రామయ్య ఇంట్లోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో రమేష్ అనే వ్యక్తి తన ఇంటి గోడకు పెయింట్ వేసుకుంటున్నాడు. ట్రాక్టర్ అటువైపు రావడం చూసిన తల్లిదండ్రులు రమేష్‌ను పక్కకు తోసేశారు. దీంతో రమేష్ అస్వస్థతకు గురయ్యాడు. అలాగే కొత్తగా తెచ్చుకున్న కారు ధ్వంసమైంది. అస్వస్థతకు గురైన రమేష్‌ను వేంపల్లె ఆసుపత్రికి తరలించగా ప్రాణాపాయం లేదని కాలుకు గాయమైందని డాక్టర్లు తెలిపారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

మైలవరం, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వేపరాల గ్రామానికి చెందిన యువకుడు చిమ్మని వెంకటరమణ (30) పెన్నానదిలోకి ఈతకు వెళ్లి శనివారం గల్లంతైన విషయం తెలిసిందే. యువకుడికి కోసం పోలీసుశాఖ, ఫైర్ సిబ్బంది ముమ్మర చర్యలు చేపట్టిన తర్వాత ఆదివారం ఉదయం యువకుడి మృతదేహం లభ్యమైందని, ఇది చిమ్మని వెంకటరమణగా గుర్తించామని ఎస్ఐ శ్యాంసుందర్‌రెడ్డి తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మైలవరం జలాశయం నుంచి పెన్నానదికి నీటిని విడుదల చేస్తున్నందున పెన్నా పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శ్యాంసుందర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, పిల్లలు నీటిలో దిగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

కరెంటు షాక్‌తో గేదె మృతి

సీకేదిన్నె, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని బాలుపల్లె నివాసి నారాయణమ్మకు చెందిన గేదె ఆదివారం కరెంటు షాక్‌తో మృతి చెందింది. పొలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వద్ద గేదెకు షాక్ తగలడంతో మృతిచెందిందని, నారాయణమ్మకు కూడా గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం 108 వాహనంలో రిమ్స్‌కు తరలించినట్లు గ్రామస్థులు తెలిపారు. విద్యుత్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడంతో గేదె మృతి చెందినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. దాదాపు రూ.70వేలు విలువ చేసే గేదె మృతిచెందడంతో నారాయణమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కొండాపురం, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని తాళ్లప్రొద్దుటూరు గ్రామంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బోరు పెద్దపుల్లారెడ్డి(68) మృతి చెందాడు. గ్రామానికి చెందిన పుల్లారెడ్డి బైకులో రోడ్డు దాటుతుండగా మరో బైకు వచ్చి ఢీకొనడంతో కింద పడ్డాడు. దీంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం తాడిపత్రి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు తాళ్లప్రొద్దుటూరు ఎస్ఐ హృషికేశ్వర్‌రెడ్డి తెలిపారు. కాగా మృతుడికి భార్య కుమారుడు, ఇద్దరు కుమార్తెలు కలరు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రైలును ఢీకొని యువకుడికి గాయాలు

కమలాపురం రూరల్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో రైలును ఢీకొని విద్యార్థికి గాయాలైన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. రైల్వేపోలీసులు తెలిపిన సమాచారం మేరకు... పట్టణంలోని రెడ్డికాలనీకి చెందిన విద్యార్థి శ్రీహరిని వినాయక నిమజ్జనానికి వెళ్లొద్దని కుటుంబసభ్యులు మందలించినందుకు శనివారం రాత్రి రైలు కింద పడడంతో గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి వెళ్లి క్షతగాత్రుడిని పరిశీలించి అదేరోజు రాత్రి చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో శ్రీహరి 9వతరగతి చదువుతున్నాడు. మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతికి తరలించినట్లు బంధువులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కిరాణా షాపులో సిగరెట్లు చోరీ

రాజంపేట టౌన్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): రాజంపేట పట్టణంలోని ప్రధాన రహదారిలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఎదురుగా ఉన్న కిరాణాషాపులో శనివారం అర్ధరాత్రి వేళ షాపుపై ఉన్న రేకులకు కన్నం వేసి రూ.10 వేలు విలువ చేసే సిగరేట్ ప్యాకెట్లను, రూ.15 వేల నగదు దొంగలించినట్లు యజమాని అబ్దుల్‌గని తెలిపారు. ఈ విషయంపై పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చామని, ఈ మేరకు పట్టణ సీఐ నాగార్జున కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నిమజ్జనంలో అపశ్రుతి

● చెరువులో పడి యువకుడి మృతి



నాగేంద్ర ఫైల్‌ఫొటో

కురబలకోట ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): కేరింతలు, ఉల్లాసాల మధ్య సాగుతున్న వినాయక నిమజ్జనంలో అపశ్రుతి చోటుచేసుకుంది. కురబలకోట మండలంలో చోటు చేసుకున్న ఈ విషాదకర సంఘటన వివరాల్లోకెళితే.. శనివారం వినాయకుడిని గ్రామ సమీపంలోని మల్లేశ్వరమ్మ కొత్త చెరువులో నిమజ్జనం చేసేందుకు మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకొచ్చారు. కాగా చెరువులో ప్రతిమను నిమజ్జనం చేస్తుండగా తొక్కిసలాట జరగడంతో నాగేంద్ర (35) చెరువులో పడ్డాడు. అతడిని కాపాడేందుకు పలువురు విఫలయత్నం చేశారు. మృతుడు పుంగనూరు సమీపంలోని మోదుగులపల్లె వాసిగా స్నేహితులు తెలిపారు. కాగా మృతదేహాన్ని ఆదివారం వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.


బోల్తా పడిన ట్రాక్టర్

చక్రాయపేట, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని మహదేవపల్లె గ్రామంలో ఆదివారం వినాయక నిమజ్జనంలో భాగంగా అపశ్రుతి చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే... మహదేవపల్లెలో వినాయక నిమజ్జనం సందర్భంగా ట్రాక్టర్‌లో ఊరేగింపుగా వెళ్లారు. నిమ్జనం చేసి వస్తుండగా గ్రామ సమీపంలోని ఓ కాల్వలో అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా పడింది. అందులో ఉన్నవారు కాల్వలో పడిపోయారు. ఈ ప్రమాదంలో ఏడుగురికి స్వల్పగాయాలయ్యాయి. హుటాహుటిన అందరిని ఆసుపత్రికి తరలించారు. అయితే ఎవరికీ ఎటువంటి ప్రాణహాని కలగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

AP POLICE SHAKTHI

ఆపద వేళ.. మహిళల అస్త్రం..

శక్తి యాప్



● ప్రత్యేక టీములతో అవగాహన సదస్సులు
● జిల్లావ్యాప్తంగా శక్తియాప్ డౌన్‌లోడ్ 14097
● ఎస్‌వోఎస్ ఫిర్యాదులు 66



కడప క్రైం, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): శక్తి యాప్ మహిళలకు ఒక అస్త్రం వంటిది. ఆపద సమయంలో వారికి ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రస్తుతం మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు ఈ యాప్ బ్రహ్మాస్త్రంగా పనిచేస్తుంది. ఒంటరి మహిళలకు ఇది ఒక ఆయుధంలా ఉపయోగపడుతుంది అంటే అతిశయోక్తి లేదు. మహిళలు, విద్యార్థినులు, చిన్నారుల భద్రత, రక్షణ కోసం పోలీసుశాఖ కొత్తగా శక్తి యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. సెల్‌ఫోన్‌లో ఈ యాప్ ఉంటే నిరంతరం ఓ తండ్రి లేదా సోదరుడు, ఓ పోలీసు మీ వెన్నంటి తోడుగా ఉన్నట్లేనని చెప్పవచ్చు. ఈ యాప్ ఓపెన్ చేసి ఎస్‌వోఎస్ ఫోన్‌ను ఊపినా పోలీసులు వస్తారు. అత్యవసర పరిస్థితులు, ఆపదలో చిక్కుకున్న మహిళలు ఈ యాప్ ఓపెన్ చేసి అందులోని ఏపీపీఎస్ ఆప్షన్‌పై నొక్కితే వెంటనే పది సెకన్ల నిడివి గల వీడియో, ఆడియో ఆటోమేటిక్‌గా రికార్డు అయి ఘటనాస్థలం లోకేషన్ సహా పోలీసు కంట్రోల్ రూముకు సమాచారం చేరుతుంది. బాధితురాలు ఏ పరిస్థితుల్లో ఉన్నారో పోలీసులకు అర్థమవుతుంది.

పోలీసుస్టేషన్‌కు వెళ్లకుండానే ఫిర్యాదు

మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీసుస్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఈ యాప్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చు. గివ్ ఏ కంప్లయింట్ విభాగంలోకి వెళ్లి జిల్లా, పోలీసుస్టేషన్‌ను ఎంపిక చేసుకోవాలి. ఏ అంశంపై ఫిర్యాదు చేస్తున్నారో పేర్కొని మీ వివరాలు నమోదు చేయాలి. కాగితంపై రాసిన లేదా టైపు చేసిన ఫిర్యాదు ప్రతిని అప్‌లోడ్ చేయాలి. దాన్ని పరిశీలించి పోలీసులు మిమ్మల్ని సంప్రదిస్తారు. వేధింపులు, గృహహింస, అత్యాచారం, లైంగిక దాడులు, ఈవ్‌టీజింగ్, పరువు హత్య, యాసిడ్ దాడులు, మానవ అక్రమ రవాణా, బలవంతపు వివాహాలు, బాల్యవివాహాలు, అపహరణలు, సైబర్ బుల్లీయింగ్, ఫోటోమార్ఫింగ్ తదితర నేరాలపై ఫిర్యాదు చేయవచ్చు.

24గంటలూ అందుబాటులో ఉంటాం..

శక్తియాప్ ద్వారా ఫిర్యాదు చేసేవారికి అండగా ఉంటాం. అలాగే 24 గంటలూ మహిళలు, బాలికలు, చిన్నారులకు అందుబాటులో ఉంటాం. మహిళలకు, కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు ఈ యాప్ ఉపయోగాలపై వివరిస్తున్నాం. జిల్లావ్యాప్తంగా శక్తి యాప్‌ను 14097మందితో డౌన్‌లోడ్ చేయించాం. ఎస్‌వోఎస్ కాల్స్ టెస్టింగ్ కోసం 2882 మందితో చేయడం జరిగింది. ఒరిజినల్ కాల్స్ 66వచ్చాయి. జిల్లావ్యాప్తంగా ఏడు శక్తి టీమ్‌లు ఉన్నాయి. కడపలో 3, ప్రొద్దుటూరు, మైదుకూరు, జమ్మలమడుగు, పులివెందుల సబ్ డివిజన్లలో ఒక్కో శక్తి టీం ఉంది. అలాగే ఒక్కో టీమ్‌లో ఆరుగురు సభ్యులు ఉంటారు. వీరిలో ఒక ఎస్ఐతో పాటు మహిళా సిబ్బంది ఉంటారు. మహిళా సమస్యలపై నిరంతరం మా సిబ్బంది అప్రమత్తంగా ఉండి వారికి అవగాహన సదస్సుల ద్వారా చైతన్యం కల్పిస్తున్నాం.

- బాలస్వామిరెడ్డి,
కడప మహిళా పోలీసుస్టేషన్ డీఎస్పీ

ఒంటరి ప్రయాణానికి ఎంతో ఉపయోగం

రాత్రివేళ ఎవరూ అందుబాటులో లేకపోతే ఒంటరిగా ఉన్న మహిళలకు ఈ శక్తియాప్ ఎంతో ఉపయోగపడుతుంది. మీరు ప్రయాణించే వెహికల్ నెంబరు కానీ, లైవ్ లోకేషన్ గానీ ఈ గ్రూపులో పొందుపరిస్తే చాలు... నిమిషాల్లో పోలీసులు అక్కడికి చేరి వీరికి నీడలా తోడుంటారు. ఆపద వేళలో వారికి రక్షణ కవచంలా ఈ శక్తియాప్ నిలబడుతుంది.



కడప ఆర్టీసీ బస్టాండులో శక్తియాప్ డౌన్‌లోడ్ చేస్తున్న మహిళా పోలీసుస్టేషన్ సిబ్బంది

బొప్పాయి తోటల్లో రైతుల నిరసన

● ధరలు పెంచాలంటూ డిమాండ్ ● ముఖ్యమంత్రి స్పందించి న్యాయం చేయాలని వినతి



బొప్పాయి తోటల్లో నిరసన తెలియచేస్తున్న కొత్తపల్లె రైతులు

రైల్వేకోడూరు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): దళారులు, మార్వాడీలు కలసి ఉన్నపళంగా టన్ను బొప్పాయి కాయలను రూ.5 వేలు చేశారని, ఈ ధర తమకు గిట్టుబాటు కాదని ఆదివారం కొత్తపల్లె రైతులు తోటల్లోనే నిరసన తెలియచేశారు. కొందరు రైతులు మాత్రం తోటల్లో బొప్పాయి కాయలు మాగిపోతున్నాయని టన్ను రూ.5 వేలకే కోతలు కోయిస్తున్నారు. దళారీ వ్యవస్థ లేకుండా చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. మార్వాడీలు నేరుగా రైతులతో సంప్రదించి కోతలు కోయాలని రైతులు కోరుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాజంపేటకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి వస్తున్న సందర్భంగా బొప్పాయి రైతులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రైల్వేకోడూరు, చిట్వేలి, పుల్లంపేట, పెనగలూరు, ఓబులవారిపల్లె మండలాలకు చెందిన బొప్పాయి రైతులు కోరుతున్నారు.

ప్రైవేటు విద్యాసంస్థల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

● అప్స రాష్ట్ర అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంరాజు

కడప మారుతీనగర్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న ప్రైవేటు విద్యాసంస్థల సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని ఏపీ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ (అప్స) రాష్ట్ర అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంరాజు కోరారు. ఆదివారం కడపలో నిర్వహించిన జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి పోరు సాగించేందుకు వెనుకాడే ప్రసక్తే లేదన్నారు. అనంతరం రాష్ట్ర కౌన్సిల్ సలహాదారు సుందరరావు మాట్లాడుతూ స్వంత వాహనాలు, టూరిస్ట్ వాహనాల కాలపరిమితిని 15 నుండి 20 సంవత్సరాలకు పెంచుతున్నట్లుగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం సర్క్యులర్ విడుదల చేసిందన్నారు. అదే తరహాలో ప్రైవేట్ పాఠశాలల వాహనాలకు వర్తింపచేసేలా ఆదేశాలివ్వాలన్నారు. గ్రీన్ టాక్స్ తగ్గింపుపై ఆర్డినెన్స్ ఇచ్చారే కానీ అందుకు అనుగుణంగా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. క్రీడామైదానాలను ప్రభుత్వ స్థలాల్లో అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. కాగా 8 సంవత్సరాలుగా వున్న రెన్యువల్ గడువును 10 సంవత్సరాలకు పెంచిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా అధ్యక్షుడిగా సుధాకర్‌రెడ్డి

సమావేశానంతరం అప్స జిల్లా నూతన కమిటీని ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షుడిగా సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అనిల్‌కుమార్‌రెడ్డి, కోశాధికారిగా సంజీవరావును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి తేజస్విని, రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ భాస్కరరావు, వివిధ ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

పోలీసుశాఖకు అందించిన సేవలు చిరస్మరణీయం

● ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్



పదవీవిరమణ పొందిన సిబ్బందితో ఎస్పీ అశోక్‌కుమార్

కడప క్రైం, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావంతో నాలుగు దశాబ్దాల పాటు నిర్విరామంగా సేవలందించి పదవీవిరమణ పొందడం అభినందనీయమని, పోలీసుశాఖకు మీరందించిన సేవలు చిరస్మరణీయమని ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ అన్నారు. ఆగస్టు నెలాఖరున పదవీవిరమణ పొందిన కడప డీసీఆర్‌బీ ఎస్ఐ శివనాగేంద్రకుమార్, కమలాపురం ఏఎస్ఐ ఏవీ రమణయ్య, కడప డీఏఆర్ ఏఆర్‌హెచ్‌సీ బి.శ్రీనివాసులును ఆదివారం స్థానిక పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి సెల్ ఫోన్లు, కమ్యూనికేషన్ లేని రోజుల్లో కుటుంబాలకు దూరంగా విధులు నిర్వహించడం మామూలు విషయం కాదని, ఎన్ని ఇబ్బందులున్నా, సమస్యలున్నా బాధ్యత అనేది పోలీసుశాఖలో సమస్యలను అధిగమించేలా చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ బి.రమణయ్య, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐలు వీరేశ్, టైటస్, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ ఈశ్వరరెడ్డి, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

వెనుకంజలో కడప, కర్నూలు జట్లు

కడప స్పోర్ట్స్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): కడపలో జరుగుతున్న ఏసీఏ సౌత్‌జోన్ అండర్-23 మెన్స్ మల్టీడే (మూడు రోజుల) ఇంటర్ డిస్ట్రిక్ట్ మ్యాచ్‌లలో భాగంగా వివిధ జట్ల మధ్య సాగుతున్న క్రికెట్ మ్యాచ్‌లలో రెండో రోజైన ఆదివారం కడప, కర్నూలు జట్లు తమ ప్రత్యర్థి జట్ల కన్నా వెనుకంజలో ఎదురీదుతున్నాయి.

కేఎస్ఆర్ఎం మైదానంలో..

నగర శివారు ప్రాంతంలోని కేఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో చిత్తూరు-కడప జట్ల మధ్య సాగుతున్న మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన చిత్తూరు జట్టు మొదటి రోజు ఆటలో 90 ఓవర్ల పాటు ఆడి 3 వికెట్లు కోల్పోయి 346 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. కాగా 346 పరుగుల ఓవర్‌నైట్ స్కోర్‌తో తిరిగి రెండో రోజైన ఆదివారం బ్యాటింగ్‌కు దిగిన చిత్తూరు జట్టు మొత్తంగా 137.5 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసి 9 వికెట్లు కోల్పోయి 589 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. కాగా మొదటి రోజు ఆటలో 60 పరుగుల వద్ద నాటౌట్‌గా క్రీజ్‌లో వున్న తేజారెడ్డి రెండోరోజు ఏకంగా 161 పరుగులు చేయడం విశేషం. మరో బ్యాటర్ నిఖిత్‌గౌడ్ 63 పరుగులు చేశారు. తదుపరి బ్యాటింగ్‌కు దిగిన కడప జట్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి 32.4 ఓవర్లలో 1వికెట్ కోల్పోయి 99 పరుగులు చేసింది. ఇందులో శివకేశవ్‌రాయల్ 52 పరుగులు చేశారు. అయినప్పటికీ మరో 490 పరుగుల వెనుకంజలో ఎదురీదుతోంది.

ఏసీఏ క్రికెట్ మైదానంలో..

నగర రిమ్స్ సమీపంలోని వైయస్ రాజారెడ్డి ఏసీఏ క్రికెట్ మైదానంలో జరుగుతున్న నెల్లూరు-కర్నూలు జట్ల మధ్య సాగుతున్న మరో మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన నెల్లూరు జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 82 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 374 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో సోహన్‌వర్మ 166 పరుగులతో నాటౌట్‌గా క్రీజ్‌లో నిలిచారు. ఇదిలా వుండగా 374పరుగుల ఓవర్‌నైట్ స్కోర్‌తో తిరిగి రెండవ రోజైన ఆదివారం బ్యాటింగ్‌కు దిగిన నెల్లూరు జట్టు 96.4 ఓవర్లలో 514 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. 166 పరుగులతో నాటౌట్ బ్యాట్స్‌మెన్‌గా క్రీజ్‌లో నిలిచిన సోమన్‌వర్మ 182 పరుగుల వద్ద ఔటయ్యారు. మరో బ్యాటర్ భార్గవ్ 75 పరుగులు చేశారు. కాగా బౌలింగ్ విభాగంలో కర్నూలు జట్టు బౌలర్ అక్షిత్‌రెడ్డి 5 వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కర్నూలు జట్టు 41.5 ఓవర్లలో 132 పరుగులకే చేతులెత్తేసింది. పిదప రెండో ఇన్నింగ్స్‌కు దిగిన కర్నూలు జట్టు ఆట ముగిసే సమయానికి 10 ఓవర్లలో 54 పరుగులు చేసింది. దీంతో నెల్లూరు జట్టు 436 పరుగుల ఆధిక్యత సాధించింది. సోమవారం ఆటకు చివరి రోజు.

మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వైవీయూ స్కాలర్ సారిక



కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): యోగివేమన విశ్వవిద్యాలయం ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ పరిశోధక విద్యార్థిని సారిక ఇటీవల జరిగిన మెగా డీఎస్సీ పరీక్షలో ఆంగ్ల విభాగంలో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ విభాగంలో ఓపెన్ కేటగిరీలో డిస్ట్రిక్ట్‌లో 77.83 మార్కులతో 19వ ర్యాంకు, పీజీటీ ఇంగ్లీష్‌లో 4వ జోన్‌లో 16వ ర్యాంకు, టీజీటీలో 4వ జోన్ పరిధిలో 57వ ర్యాంకు సాధించింది. కడప పట్టణానికి చెందిన మృత్యుంజయకుంట కాలనీలో నివాసముంటున్న వినయకుమార్, కుమారి దంపతుల ప్రథమ కుమార్తె సారిక. తన విద్యాభ్యాసమంతా ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లోనే కొనసాగించారు. క్రమశిక్షణ, పట్టుదల సాధించాలనే తపన ఉంటే ఎంతటి విజయాన్నైనా సాధించవచ్చని సారిక నిరూపించారు.

23 టీఎంసీలకు చేరువలో గండికోట నీటిమట్టం

కొండాపురం, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): గండికోట ప్రాజెక్టులో నీటిమట్టం ఆదివారం 23 టీఎంసీ (22.693)లకు చేరువలో ఉన్నట్లు ఈఈ ఉమామహేశ్వర్లు తెలిపారు. అదేవిధంగా గండికోట ప్రాజెక్టు నుంచి మైలవరం జలాశయానికి 5,000 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కాగా ఆదివారం ప్రాజెక్టులోకి వచ్చే ఇన్‌ఫ్లో 11,400 క్యూసెక్కులు ఉందన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి జీఎన్ఎస్ఎస్ వరద కాలువ ద్వారా వచ్చే కృష్ణాజలాల ఇన్‌ఫ్లో 10,700 క్యూసెక్కులు ఉందన్నారు. ప్రాజెక్టులోకి 700 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరినట్లు ఈఈ తెలిపారు. కాగా సీబీఆర్‌కు 1000 క్యూసెక్కులు, తాగునీటి అవసరాల దృష్ట్యా మరో 20క్యూసెక్కుల నీరు వదులుతున్నామన్నారు. గండికోట ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 26.85 టీఎంసీలు.

రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా రెడ్డెయ్య



లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): లక్కిరెడ్డిపల్లెకు చెందిన ఎర్రగోళ్ల రెడ్డెయ్యను రాష్ట్ర ఫారెస్టు డెవలప్‌మెంట్ డైరెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రెడ్డెయ్య తెలుగుదేశం పార్టీలో కీలక పాత్ర పోషించాడు. 2021లో లక్కిరెడ్డిపల్లె జెడ్పీటీసీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఉమ్మడి కడప జిల్లా చైర్మన్ పదవికి పోటీ చేసి ఒక్క సీటుతో ఓటమి పాలయ్యారు. 2006 నుంచి 2008 వరకు ఉమ్మడి కడప జిల్లా టీడీపీ ఆర్గనైజేషన్ చైర్మన్‌గా పనిచేశారు. ప్రస్తుతం మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అనుచరుడిగా టీడీపీలో కొనసాగుతున్నారు. రెడ్డెయ్య మాట్లాడుతూ అటవీశాఖకు తనవంతు న్యాయం చేస్తానని తెలిపారు.

రాయలసీమ పట్ల మొసలి కన్నీరు మానుకోవాలి

● తులసిరెడ్డి

వేంపల్లె, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): రాయలసీమ గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీ, టీడీపీ, వైసీపీలకు లేదని, మొసలి కన్నీరు కార్చడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మూడు పార్టీల పాలనలో రాయలసీమకు నవమోసాలు జరిగాయన్నారు. 1937నాటి శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాజధాని, హైకోర్టులలో ఒకటి రాయలసీమలో ఏర్పాటు కావాలి, కానీ ఏర్పాటు కాలేదన్నారు. ప్రత్యేక హోదా రాష్ట్రానికి, ప్రత్యేకించి రాయలసీమకు వరప్రసాదిని, సంజీవని లాంటిదన్నారు. ఇవీ జరగలేదన్నారు. రాయలసీమకు, ఉత్తరాంధ్రకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు ఇవ్వాలి, కానీ ఇవ్వలేదన్నారు. కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం, దుగ్గరాజపట్నం ఓడరేవులకు 11ఏళ్లయిన అతీగతీ లేదు, శ్రీకాళహస్తి వద్ద మన్నవరం విద్యుత్ పరికరాల ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసి ప్రారంభించిందని, మోదీ ప్రభుత్వం మూసివేయడం జరిగిందన్నారు. 2008లో కడప-రాయచోటి-మదనపల్లె-బెంగుళూరు నూతన బ్రాడ్‌గేజ్ రైలు మార్గాన్ని మంజూరు చేసి ప్రారంభిస్తే దుష్టత్రయం పాలనలో ఈ పనులూ నిలిచిపోయాయన్నారు. కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని రాయలసీమలో ఏర్పాటు చేయలేదన్నారు. తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా, వెలుగొండ సాగునీటి ప్రాజెక్టులు సింహభాగం కాంగ్రెస్ హయాంలో జరిగితే, పెండింగ్ పనులపై టీడీపీ, వైసీపీలు పూర్తి నిర్లక్ష్యం చేశాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే పైసమస్యలన్నీ ఎప్పుడో పూర్తయి ఉండేవన్నారు.

గంగ ఒడికి గణనాథులు

క్వారీ తవ్వకాలను అడ్డుకున్న ముద్దిరెడ్డిపల్లె వాసులు


క్వారీ తవ్వకాల వద్ద స్థానికులు

మైదుకూరు రూరల్, ఆగస్టు31(ఆంధ్రజ్యోతి): ముద్దిరెడ్డిపల్లె సమీపంలో చేస్తున్న క్వారీ తవ్వకాలను సోమవారం గ్రామస్థులు అడ్డుకున్నారు. కొండను తవ్వి కంకర తీస్తున్న నేపథ్యంలో మోతాదుకు మించి డైనమేట్లు పేల్చడం వలన ముద్దిరెడ్డిపల్లె గ్రామంలోని నివాసాలు నెర్రలు చీలిక లు రావడంతో ఆగ్రహించిన గ్రామస్థు లు క్వారీ తవ్వకాలను అడ్డకున్నారు. గతంలో కూడా కాంట్రాక్టర్ క్వారీ పనుల్లో మో తాదుకు మించి డైనమేట్లు పేల్చుతున్నారని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్‌కు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. ఆయన వెంటనే స్పందించి తక్కువ మోతాదులో డైనమేట్లు పేల్చుకోవాలని హెచ్చరించారు. కాని కాంట్రాక్టర్ అదే తీరున వ్యవహరిస్తుండటంతో గ్రామస్థులు పనులు నిలిపివేసి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

ప్రొద్దుటూరు జిల్లా ఏర్పాటు చేయాలి


మాట్లాడుతున్న డాక్టర్ నాగదస్తగిరిరెడ్డి

ప్రొద్దుటూరు టౌన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): అన్ని రంగాల్లో విశిష్టత కలిగిన ప్రొద్దుటూరు జిల్లాను ఏర్పాటు చేయాలని ప్రొద్దుటూరు జిల్లా సాధన సమితి జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ నాగదస్తగిరిరెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు నియోజకవర్గాలను కలిపి ప్రొద్దుటూరు జిల్లా ఏర్పాటు చేయాలన్నారు. నూతన జిల్లా ఏర్పాటు కోసం మొదట మంత్రులకు వినతి పత్రాలు అందజేస్తామన్నారు. . ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ జిల్లా ఏర్పాటుకు అవసరమైన అన్ని అర్హతలు ప్రొద్దుటూరుకు ఉన్నాయని తెలిపారు. ఎన్జీవో అసోసియేషన్ ప్రొద్దుటూరు తాలూకా యూనిట్ అధ్యక్షుడు కేజే రఘురామిరెడ్డి, శెట్టిపల్లె రాంప్రసాద్‌రెడ్డి, భాస్కరరావు, గజ్జెల వెంకటేశ్వర్లురెడ్డి, శివనాథరెడ్డి తదితరులు పాల్గొ న్నారు.

బద్వేలును కడప జిల్లాలోనే కొనసాగించండి

పోరుమామిళ్ల, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : బద్వేలును కడప జిల్లాలోనే కొనసాగించాలని లేదా బ్రహ్మంగారి జిల్లాగా ప్రకటించాలని ముస్లిం పెద్దలు డిమాండ్ చేశారు. ఆదివారం పోరుమామిళ్లలో పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన, బి.కోడూరు మండలాల ముస్లిం మత పెద్దలు స్థానిక జుమ్మామసీదులో సమావేశమై మాట్లాడుతూబద్వేలు కడప జిల్లాలో ఉండాలని, లేదా బద్వేలు నియోజకవర్గంతో పాటు మైదుకూరు, ఉదయగిరి, గిద్దలూరు నియోజకవర్గాలను కలిపి బ్రహ్మంగారిజిల్లాగా ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో పోరుమామిళ్ల ఉపసర్పంచ్‌షరీఫ్, ఎగువ తంబళ్లపల్లె మాజీ సర్పంచ్ మహబూబ్‌బాషా, కలసపాడుకు చెందిన సలీం, షామీర్, జిలానీ, షఫి, మౌలానా, ఫిరోజ్ మౌలానా, హుసేన్‌పీరా, ఖాదర్‌బాషా, సత్తార్, కరీముల్లా, హకీం, హుసేన్ బాషా, హుసేన్‌పీర్, అన్వర్‌బాషా, రంతుబాషా, ఫర్హాన్ పాల్గొన్నారు.

207 మంది ఉపాధ్యాయులు ఎంపిక

ప్రొద్దుటూరు , ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : ప్రొద్దుటూరులో 207 మంది పాఠశాల సహాయకులుగా ,పీజీటీ, టీజీటీ, ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారని సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ భవన్‌లో ఒంటేరు శ్రీనివాసులరెడ్డికి డీఎస్సీకి ఎంపికైన ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఒంటేరు మాట్లాడుతూ మంత్రి సత్యకుమార్ సహకారంతో పట్టణంలోని గీతాశ్రమంలోని సంస్కృతి అకాడమీ ద్వారా డీఎస్సీలో 400 మందికి శిక్షణ ఇస్తే అందు రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు 4 జిల్లాలలో ఫస్ట్, సెకండ్ ర్యాంకులు సాధించడం గర్వంగా ఉందన్నారు. వారందరితో రాష్ట్ర మంత్రి సత్యకుమార్ ఫోన్‌లో మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర భాషోపాధ్యాయ సంఘం అధ్యక్షుడు అంకాల్ కొండయ్య, ఉపాధ్యక్షుడు సాయికుమార్, టీచర్లు కోళ్ళ రమణ, శ్రీనివాసులు,కొండా తదితరులు పాల్గొన్నారు.

నీటిని వృథాచేయరాదు

బద్వేలు, ఆగస్టు 31, (ఆంధ్రజ్యోతి): నీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకే వాడుకోవాలని మున్సిపల్ కమిషనర్ వి. నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని ఎగువ బ్రాహ్మణవీధి, దిగువ బ్రాహ్మణవీధిలో ఆయన పర్యటించి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వాటర్ లీకేజీ జరిగితే సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. అక్రమ కుళాయిలు తక్షణమే రెగ్యులర్ చేయించుకోవాలని, అన్ని రకాల పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు.


కొండాపురం: గండికోట బ్యాక్‌వాటర్‌లో గణపయ్యను నిమజ్జనం చేసిన దృశ్యం


ప్రొద్దుటూరులో ఊరేగింపుగా వెళుతున్న గణనాథుడు


రాజుపాళెంలో ఎడ్లబండిపై గణనాథుడు ఊరేగింపు

ప్రొద్దుటూరు టౌన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి వేడుకలు సందర్భంగా ఆదివారం నాటికి ఐదు రోజుల పాటు పూజలందుకున్న గణనాథులు గంగ ఒడికి చేరుకున్నారు. ప్రొద్దుటూరు వైఎంఆర్ కాలనీ, సాయిరాజేశ్వరి కాలనీ, నేతాజీనగర్, సూపర్‌బజార్‌రోడ్డు, ఆర్ట్స్ కాలేజీ రోడ్డు, మిట్టమడి, బొల్లవరం ప్రాంతాల్లోని వినాయక విగ్రహాలకు పూజలు నిర్వహించి ట్రాక్టర్లలో నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం కొన్ని ఉత్సవ కమిటీల నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. బాణసంచా పేలుళ్లు, డప్పు వాయిద్యాలతో రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ జై బోలో గణేష్ మహరాజ్‌కి జై అంటూ స్వామివారిని ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించి రామేశ్వరంలోని పెన్నానదిలో, కామనూరు, చాపాడు వద్ద కుందూ నదిలో నిమజ్జనం చేశారు.

జమ్మలమడుగులో: జమ్మలమడుగులో ఆదివారం పలు ప్రాంతాల నుంచి వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించారు. పట్టణంలోని మెయిన్‌బజార్‌లో ఆర్యవైశ్యులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద మహిళలు, విద్యార్థినులు రంగులు చల్లుకున్నారు.

మైదుకూరు రూరల్‌లో : మైదుకూరు మున్సిపాలిటీ, మండల పరిధిలో ఆదివారం ఐదో రోజు వినాయక విగ్రహాలను కుందూ నదిలో నిమజ్జనం చేశారు. కుందు నదివైపు సాగాయి. పట్టణంలోని పాతూరు విగ్రహం వద్ద డీఎస్సీ పరీక్షలో కరిడి బాలాజీకి ఏడు స్టేట్ ఫస్టులు రావడంతో రామాలయం వీధి కమిటీ సభ్యులు శాలువతో సన్మానం చేశారు. డీఎస్పీ రాజేంద్రప్రసాద్, సీఐ రమణారెడ్డి, ఎస్‌ఐ చిరంజీవిలు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

రాజుపాలెంలో : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆదివారం వినాయకుని నిమజ్జనం ఘనంగా జరిగింది. రాజుపాలెంలో సంప్రదాయ బద్ధంగా ఆ కాలనీవాసులు కోలాటం చేస్తూ వినాయకున్ని తరలించగా టంగుటూరులో ఎడ్ల బండిపై వినాయకున్ని ఏర్పాటు చేసి ఊరేగించి టంగుటూరు, వెల్లాల వద్ద కుందూలో విగ్రహాలు నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెవెన్యూ, పోలీసు, ఎలక్ట్రిసిటీ వారు ఏర్పాట్లు చేశారు.

బద్వేలు/రూరల్‌లో: నియోజకవర్గ వ్యాప్తంగా 5వ రోజు ఆదివారం వినాయక నిమ జ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వ హించారు. పట్టణంలోని కొండారెడ్డి వీధిలో ఏర్పాటుచేసిన వరసిద్ధి వినాయక స్వామివారి లడ్డూ, చెరకుగడలు, కలశం చెంబు, కుంకు మభరిణె, నోట్ల దండలు వేలంపాట నిర్వహించారు. ఇందులో బి. శ్రీనివాసులు రెడ్డి 90వేలకు లడ్డూను కైవసం చేసుకున్నారు. చెక్కభజన, కోలాహలం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

కొండాపురంలో: కొండాపురం పట్టణంతో పాటు, గండ్లూరు తదితర గ్రామలకు చెందిన విగ్రహాలను ఆదివారం నిమజ్జనం చేశారు. కొం డాపురం పట్టణంలో 21 అడుగుల వినాయక విగ్రహం వద్ద సత్రసాల రాఘవేంద్ర రూ.91వేలకు లడ్డూను వేలంలో దక్కించుకున్నారు. పలు చోట్ల అన్నదానం నిర్వహించారు. అనంతరం గండికోట బ్యాక్‌వాటర్‌లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ముద్దనూరులో: మండలంలో వినాయక చవితి పండుగ వినాయక విగ్రహాల వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.కొత్తకొట్టాలు వీధిలో గురు ట్రాన్స్‌పోర్టు అధినేత గుర్రప్ప ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఎస్‌వీఆర్ ట్రాన్స్‌పోర్టు అధినేత వరదారెడ్డి,డాక్టర్ నవజ్యోత్‌రెడ్డి పాల్గొన్నారు.సాయంత్రం వినాయకులు నిమజ్జనానికి తరలివెళ్లారు.

చాపాడులో: మండలంలోని సీతారామపురం గ్రామం వద్ద కుందూ నదిలో భక్తులు వినాయక విగ్రహాలను ఆదివారం నిమజ్జనం చేశారు. రాజుపాళెం, వెదురూరు, అన్నవరం, సోమాపురం, చిన్నగురవలూరు, లక్ష్మీపేట, అల్లాడుపల్లె తదితర అన్ని గ్రామాల్లో వినాయక విగ్రహాలను ట్రాక్టర్ల మీద ఊరేగింపుగా వచ్చి కుందూలో నిమజ్జనం చేశారు.

ఖాజీపేటలో: మండల పరిధిలోని ప్రతి పల్లెల్లో వినాయక చవితిని పురష్కరించుకుని 180 విగ్రహాలను ఏర్పాటు చేశారు. అయితే మూడవ రోజు, 4వ రోజు వంద విగ్రహాలను నిమజ్జనం చేయగా 5వ రోజు 80 విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. అయిదు రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అన్నదానాలు ఏర్పాటు చేయడంతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎటువంటి ఘర్షణలు జరుగకుండా సీఐ వంశీధర్ బందోబస్తు ఏర్పాటుచేశారు.

కలసపాడులో: మండలంలో ఆదివారం 5వ రోజు గణేష్ నిమజ్జన కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య భక్తులు ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి కోలాహలంగా లడ్డు, చెరకు గడలు, కలశంచెంబుల వేలం పాటలతో కార్యక్రమం ప్రారంభమైంది. కలసపాడు, ఎగువరామాపురం, తెల్లపాడు,చెన్నపల్లె, మున లోరెడ్డిపల్లె, అక్కివారిపల్లె తదితర గ్రామాల్లో దాదాపు 35 విగ్రహాలకు నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. కోలాటాలు, చెక్కభజనలు, డప్పువాయిద్యాలతో మహిళలు, చిన్నపిల్లలు సైతం రంగులు చల్లుకుంటూ నిమజ్జనంలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్‌ఐ తిమోతి తన సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు.

ముద్దనూరులో:మండలంలో వినాయక చవితి పండుగ సందర్భంగా కొలువు దీరిన వినాయకుల వద్ద ఆదివారం అన్నదానాలు నిర్వహించారు.కొత్తకొట్టాలు వీధిలో గురు ట్రాన్స్‌పోర్టు అధినేత గుర్రప్ప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎస్‌వీఆర్ ట్రాన్స్‌పోర్టు అధినేత వరదారెడ్డి,డాక్టర్ నవజ్యోత్‌రెడ్డి పాల్గొన్నారు.సాయంత్రం వినాయకులు నిమజ్జనానికి తరలివెళ్లారు.

పోరుమామిళ్లలో : గణనాథుని విగ్రహాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ఊరే గింపుగా తీసుకువెళ్లి మల్లకతవలో నిమజ్జనం చేశారు. పోరుమామిళ్ల, రంగసముద్రం పంచాయతీల్లో ఏర్పాటు చేసిన 66 గణనాథులను ఆదివారం నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా సీఐ శ్రీనివాసులు, ఎస్‌ఐ కొండారెడ్డి, మల్లకతవ వద్ద విద్యుత్ ఏఈ అగ్నిమాపక అధికారులు, రెవెన్యూ సిబ్బంది, చర్యలు తీసు కున్నారు.

బి.కోడూరులో: మండల పరిధిలోని గోవిందాయపల్లె, రెడ్డివారిపల్లె, మున్నెల్లి, అమ్మవారి పేట మరో పది గ్రామాల్లో వినాయక నిమజ్జన వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వ హించారు. గోవిందాయపల్లె గ్రామంలో వినాయ కుని లడ్డూ వేలంపాటలో రూ.51వేలకు వెంగల విజయకుమార్‌రెడ్డి దక్కించుకోగా, రెడ్డివారిపల్లెలో రూ.55వేలకు రామక్రిష్ణారెడ్డి దక్కిం చుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్‌ఐ వెంకటసురేశ్ తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

కాశినాయనలో:వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజైన ఆదివారం నర్సాపురం, ఉప్పలూరు, బాలాయపల్లె, ఆకులనారాయణప ల్లె ,బాలరాజుపల్లె తదితర గ్రామాల్లో నిమజ్జన కార్యక్రమం ఆనందోత్సాహాల నడుమ సాగింది. గణేశ్ మండపాలవద్ద లడ్డూ వేలం పోటాపోటీగా సాగాయి. ఉప్ప లూరులో రూ60,000, నర్సాపురం సెంటర్‌లో రూ.40 వేలు, బాలరాజుపల్లెలో రూ.49వేలు .నర్సాపురం రెడ్డిగారి వీధిలో కలశం రూ.75000 పలికింది.


బి.కోడూరులో నిమజ్జనానికి వెళుతున్న వినాయకుడు


కాశినాయనలో నిమజ్జనానికి తరలిపోతున్న గణనాథులు


దువ్వూరు, చాపాడులో గణనాథుల ఊరేగింపు


కలసపాడులో నిమజ్జనానికి వెళుతున్న గణనాథుడు


ముద్దనూరులో వినాయక మండపం వద్ద అన్నదానం చేస్తున్న గుర్రప్ప, వరదారెడ్డి

డిగ్రీకళాశాల అభివృద్ధికి సహకరించండి

పోరుమామిళ్ల, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ డిగ్రీకళాశాల అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని ప్రిన్సిపాల్ శ్యామ్యూల్ డేవిడ్‌రాజ్ అన్నారు. ఆదివారం అభివృద్ధి కమిటి సభ్యులు, పూర్వవిద్యార్థులు సామాజిక సేవా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

చాపాడు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి):మండలంలోని అల్లాడుపల్లె క్రాస్‌రోడ్డు వద్ద ప్రొద్దుటూరు-మైదుకూరు జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి 10గంటల ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎస్‌ఐ చిన్నపెద్దయ్య పేర్కొన్నారు.మైదుకూరు పట్టణంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన సురేష్ వినాయక విగ్రహాన్ని కుందూనదిలో నిమజ్జనం చేసేందుకు బైక్‌పై వస్తుండగా అదుపుతప్పి కిందిపడిపోయాడు. అదే సమయంలో వెనుకవైపు నుంచి వస్తున్న ట్రాక్టర్ సురేష్‌ను తొక్కుకుంటూ పోవడంతో అతను అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

శాస్త్రీయ విద్యావిధానం అమలు చేయాలి

ప్రొద్దుటూరు టౌన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాస్త్రీయ విద్యావిధానంను పటిష్టంగా అమలు చేసి బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటాయించాలని జేవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుద్రా రామారావు పేర్కొన్నారు. ఆదివారం జేవీవీ కార్యాలయంలో జిల్లా మహాసభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ ప్రయోగశాలలు ఏర్పాటు చేసి శాస్త్రీయ అవగాహన కల్పించాలని సూచించారు. శాస్త్రీయ విధానాలతో మూఢ నమ్మకాలను, చాందస భావాలను అరికట్టాలని పేర్కొన్నారు. జేవీవీ జిల్లా గౌరవాధ్యక్షుడు ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా, జేవీవీ వ్యవస్థాపక నాయకుడు డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ రాజా వెంగల్‌రెడ్డిలు మాట్లాడారు. కార్యక్రమంలో జేవీవీ జిల్లా అధ్యక్షుడు షమీర్‌బాష, , జిల్లా ప్రధాన కార్యదర్శి బాలబయన్న, రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, దేవదత్తం, సరస్వతి, సునీతు పాల్గొన్నారు.

సామాజిక సేవలో పాల్గొనండి

జమ్మలమడుగు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): సమాజంలో ప్రతి ఒక్కరూ సామాజిక సేవా దృక్పదం కలిగి ఉండాలని రోటరీక్లబ్ అసిస్టెంట్ గవర్నర్, న్యాయవాది మురళీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జమ్మలమడుగు రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్, న్యాయవాది మురళీధర్‌రెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ముద్దనూరు మండలం వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకటకృష్ణారెడ్డిని జమ్మలమడుగు రోటరీ క్లబ్ అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడుగా మారెడ్డి వెంకటకృష్ణారెడ్డి, సెక్రటరి సంజీవరాయుడు, ఉపాధ్యక్షుడుగా బేపారి మహమ్మద్‌రఫి, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. నాగేశ్వరరెడ్డి, ఓబుళరెడ్డి, ఎంఎల్‌నారాయణరెడ్డి, శ్రీరామమూర్తి, మల్లికార్జున, ప్రభు, గోపాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

బ్యాక్‌వాటర్‌లో తాడిపత్రి గణపయ్యల నిమజ్జనం

కొండాపురం, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన సుమారు 300 గణపయ్య విగ్రహాలను ఆదివారం గండికోట బ్యాక్‌వాటర్‌లో నిమజ్జనం చేశారు. మండలంలోని కొండాపురం కనం వద్ద ఉన్న బ్యాక్ వాటర్‌లోనూ, సుగుమంచిపల్లె సమీపంలోని గండికోట వెనుకజలాల్లో నిమజ్జనం చేశారు. తాడిపత్రి నుంచి ఇక్కడికి 15 కిలోమీటర్ల దూరం నుంచి విగ్రహాలను డప్పువాయిద్యాలతో కోలాహలంగా గణపయ్యలను తీసుకొచ్చి కోలాహలంగా బ్యాక్‌వాటర్‌లో నిమజ్జనం చేశారు. తాడిపత్రి,కొండాపురం పోలీసులు, ఫైర్‌సిబ్బంది ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఆదివారం రాత్రి వరకు కొండాపురం సీఐ రాజా, కొండాపురం, తాళ్లప్రొద్దుటూరు ఎస్సైలు ప్రతాప్‌రెడ్డి, హృషికేశ్వర్‌రెడ్డి పోలీస్ సిబ్బంది పర్యవేక్షించారు


ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు

ప్రొద్దుటూరు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని శ్రీరాముల పేట వీధిలో వినాయక చవితి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. దాదాపు 70 మంది మహిళలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఇరగం మల్లిశ్వరీ, టీడీపీ వార్డు ఇన్‌చార్జ్ నల్లబోతుల పావని, దుగ్గిరెడ్డి మాధవిలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి బహుమతులు ప్రదానం చేశారు. మొదటిబహుమతి పార్వతి, రెండవ బహుమతి సునీత , మూడవ బహుమతి భాగ్యలక్ష్మీ, నాలుగో బహుమతి ప్రియాంకలకు అందజేశారు. కార్యక్రమంలో వాల్మీకి బోయ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, టీడీపీ నాయకుడు దుగ్గిరెడ్డి రఘునాదరెడ్డి లు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

బద్వేలు, ఆగస్టు 31, (ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరించి అన్ని విధాలా ఆదుకోవాలని రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేసు పేర్కొన్నారు. ఆదివారం దివ్యాంగులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు గతంలో ఇచ్చిన వైకల్యశాతం, ఇప్పుడు ఇచ్చిన శాతానికి భిన్నంగా ఉందన్నారు. అయితే పెన్షన్‌పై ఆధారపడి జీవిస్తున్న అనేకమంది దివ్యాంగులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులను కల్పించాలని కోరారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు వీరశేఖర్, కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి బాలు, పీవీరమణ, పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు సత్వరం పరిష్కరించండి


కార్యకర్తలతో మాట్లాడుతున్న టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి

జమ్మలమడుగు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలని జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జి భూపేష్‌రెడ్డి అధికారులను కోరారు. మండలంలోని దేవగుడి గ్రామంలో ఆదివారం కార్యకర్తలతో భూపేశ్‌రెడ్డి సమావేశమయ్యారు. నియోజకవర్గంలోని ఎర్రగుంట్ల, ముద్దనూరు, కొండాపురం తదితర మండలాల నుంచి టీడీపీ నాయకులు, పలువురు కార్యకర్తలు భూపేశ్‌ని కలిసి వారి సమస్యలను విన్నవించారు. దీంతో ఆయన అధికారులతో మాట్లాడారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృత్తిదారుల సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడాలి

బద్వేలు, ఆగస్టు 31, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం బీసీలు, వృత్తిదారుల పేరుతో కేటాయించిన నిధులను వారి సంక్షేమానికి కృషిచేయాలని చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ భాస్కరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం చేతివృత్తిదారుల ప్రాంతీయ సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రబడ్జెట్‌లో వృత్తిదారులు, బీసీల పేరుతో కేటాయించిన 47వేల కోట్లను వారి అభివృద్ధికి ఖర్చుచేయాలన్నారు. 56 కార్పొరేషన్లలో ఛైర్మన్లకు వేతనాలు మంజూరు చేయలేదన్నారు. చేతివృత్తిదారులకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తామని అలాగే సామాజికరక్షణ లాంటివి ఇంకా కల్పించలేదన్నారు. ఐకమత్యంగా ఉద్యమాల ద్వారా హక్కులు సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు చంద్రశేఖర్, గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు చేతివృత్తిదారుల సమన్వయ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.